

నేటి దినపత్రిక **సూర్య**

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

శుక్రవారం 12, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# గర్భిణీ స్త్రీల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో



గర్భిణీ స్త్రీల వైద్య సేవల పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గురువారం ఆమె నల్గొండ మండలం, రాములబండ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి హైరిస్క్ ఏఎన్‌సి కేసులు, కుక్క కాటుకు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్, ఈడిడీ క్యాలెండర్, ఆసుపత్రిలో మందుల అందుబాటు, మలేరియా, డెంగ్యూ పరీక్షల నిర్వహణ తదితరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ జమీర్‌తో మాట్లాడుతూ హైరిస్క్ గర్భిణీ కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, నిరంతరం వారికి వైద్య సేవలు అందించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రికి వస్తున్న జ్వరం కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో అందుబాటులో ఉన్న మందులు, ఆంటీ రేబిస్ వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ అప్పాజిపేటలో ఉన్న చందుపట్ల మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ విద్యార్థులకు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పరీక్షలను పరిశీలించారు. డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

చింతలపాలెం, మేజర్‌న్యూస్ : ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని దొండపాడు గ్రామంలో నిర్మిస్తున్న రాజీవ్ లిఫ్ట్ ఇరిగేషన్, వెల్లటూరు వద్ద ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్లటూరు ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ వద్ద విలేకర్లతో మాట్లాడుతూ మంగళవారం హైదరాబాద్‌లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు సంబంధించిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై రాష్ట్రనీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించి వేగవంతంగా పనులు పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారని తెలిపారు. వెల్లటూరు గ్రామంలో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి అక్కడక్కడ భూసేకరణకు సంబంధించి టైటిల్, సరిహద్దులు,అటవీశా వివాదాలు ఉన్నాయని వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందన్నారు. సమస్య ఉన్న రైతులత విడివిడిగా మాట్లాడి ఆధారాలు జతపర్చి ఆర్డీవోకు దరఖాస్తు సమర్పించాలని, వాటిని 15 రోజులలో పరిశీలించి చట్టప్రకారం రైతులకు న్యాయం చేస్తామని అన్నారు. ఇప్పటికే ముక్త్యాల బ్రాంచ్



కెనాల్‌కు సంబంధించి భూసేకరణ పూర్తయిందన్నారు. ఎలాంటి వివాదం లేని రైతులకు రూ.30 కోట్ల నష్టపరిహారం కింద రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. వర్షాలు తగ్గినందున ఎక్కువ మిషనరీని ఏర్పాటు చేసుకుని కావాల్సిన పైపులు సమకూర్చుకుని ఎక్కువ సిబ్బందిని నియమించి పైపులైన్లు త్వరగా వేయాలని, అదేవిధంగా పంప్‌హౌస్ నిర్మాణ పనులు కూడా వేగవంతం పూర్తి చేయాలని అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు.

మిగతా 4లో

# ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమం

## - స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్



నల్గొండ జిల్లా బ్యూరో

ఇటీవల కాలంలో ప్రజలపై వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్న దృష్ట్యా అవగాహనతో పాటు, వ్యాక్సినేషన్, కుక్కల పట్ల ప్రేమ, దయ చూపించే వారికి నల్గొండ జిల్లాలో ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ తెలిపారు. ఈ విషయంపై గురువారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో కుక్కలు ప్రజలపై దాడి చేసి గాయపరుస్తున్న సంఘటనలు పెరిగిపోతున్నాయని, అయితే దీనికి ఒక శాస్త్రీయ పరిష్కారంలో భాగంగా నల్గొండ జిల్లా యంత్రాంగం వీధి కుక్కలకు వ్యాక్సినేషన్‌తో పాటు, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా, కుక్కల పట్ల ప్రజలందరికీ అవగాహన కల్పించడం, కుక్కలు కరవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ కుక్క కరిస్తే వాక్సినేషన్ తీసుకోవడం, రేబిస్ వ్యాధి సోకాకుండా చూసుకోవడం, వంటి జాగ్రత్తలను ఒకవైపు తెలియజేస్తూనే కుక్కల పట్ల దయ, కరుణ చూపే విధంగా ఎవరైనా కుక్కల ప్రేమికులు ఉన్నట్లయితే వారికి వీధి కుక్కలను దత్తత ఇచ్చే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. ఈనెల 13 న రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ సమీపంలో ఉన్న రామ్‌నగర్ మున్సిపల్ పార్కులో కుక్కల దత్తత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని ఆయన వెల్లడించారు. కుక్కల దాడుల నివారణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ద్వారా స్టెరిలైజేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామని, ఇదే తరహాలో మిర్యాలగూడలో సైతం 50 లక్షల రూపాయలతో ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసేందుకు ఇటీవలే మిర్యాలగూడ శాసనసభ్యులు, ఎమ్మెల్సీ శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. స్టెరిలైజేషన్తోపాటు జిల్లాలోని అన్ని మండలాలలో వ్యాక్సినేషన్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రంలో కుక్కల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవగాహన, వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ పై పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని, అలాగే మున్సిపల్‌లో కార్యాలయంలో సైతం భారీ ఎత్తున అవగాహన కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. గత రెండు వారాల క్రితం దేవరకొండ డివిజన్లో చేపట్టిన అవగాహన కార్యక్రమం సత్ఫలితాలు ఇచ్చిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నల్గొండ మున్సిపాలిటీలో 13వ తేదీ ఉదయం 7 గంటలకు రామ్ నగర్ మున్సిపల్ పార్కులో నిర్వహించే కుక్కల దత్తత కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కుక్కలను దత్తత తీసుకోవాలని కోరారు. కుక్కలు కావాల్సినవారు మున్సిపల్ కమిషనర్ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. తాము చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన వస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇలా ప్రతి ఒక్కరు వీధి కుక్కలను దత్తత తీసుకోవడం వల్ల కుక్కల దాడి నుండి తప్పించుకోవచ్చని, ఇతర ప్రాంతాలకు ఇతర దేశాలకు చెందిన కుక్కలను పెంచుకోవడం

మిగతా 4లో


**సూర్య విలేకరులు కావలెను**

నల్గొండ జిల్లాలోని నల్గొండ టౌన్, నల్గొండ రూరల్, నల్గొండ అర్బన్, తిప్పర్తి, మిర్యాలగూడ, డివిజన్, మాడుగులపల్లి, వేములపల్లి, దేవరకొండ రూరల్, డిండి, గుడిపల్లి, నకిరేకల్, కట్టంగూర్, శాలిగౌరారం, కేతేపల్లి. సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట బ్యూరో, సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, ఆత్మకూరు (ఎస్), అనంతగిరి, చిలుకూరు, మోతె, మఠంపల్లి, పాలకీడు, మద్దిరాల. యాదాద్రిభువనగిరి జిల్లాలోని భువనగిరి బ్యూరో, భువనగిరి ఆర్.సి., భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, చౌటుప్పల్ రూరల్, ఆలేరు. విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

**దోసపాటి సత్యనారాయణ**

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

# జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన నలుగురు ఉపాధ్యాయులు






మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్ ః డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా 2025 సంవత్సరానికి గాను మండలం నుండి నలుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉమ్మడి మేళ్లచెర్వు మండలం నుండి కె. వెంకటరెడ్డి (ఎంఈవో, మేళ్లచెర్వు), మండలంలోని రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రెహనా, అదే విధంగా చింతలపాలెం ప్రాథమిక పాఠశాల నందు పనిచేస్తున్న జి.అనసూయమ్మ, తమ్మరం ప్రాథమిక పాఠశాల నందు పనిచేస్తున్న సుజాతలు బుధవారం రాత్రి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్,డిఈవో అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు, మెమోంటోలు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పిఆర్టీయూ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, రవి శ్రీను, పిఆర్టీయూ మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సైదిరెడ్డి, చింతలపాలెం పిఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, కరుణాకర్‌లు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికైన నలుగురు ఉపాధ్యాయులను అభినందించారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన తీరు సరిగా లేదని ఆరోపించారు. సన్మానం చేసే క్రమంలో కుర్చీమీద కూర్చోబెట్టలేదని, శాలువా, పూలదండ కూడా వేయలేదని కొందరు ఉపాధ్యాయులు ఆరోపించారు. శాలువా కప్పి, పూలమాలలు వేసి ప్రశంసాపత్రం మెమోంటో ఇచ్చినట్లయితే బాగుండేదని పలువురు ఉపాధ్యాయులు తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.

## రెవెన్యూ సదస్సులో వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలి

### రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి



అడ్డగూడూర్ మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల రెవెన్యూ సదస్సులో రైతులు చేసుకున్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. అడ్డగూడూరు తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో రైతులు దరఖాస్తు చేసుకున్న పలు సమస్యలను త్వరగా పరిశీలించాలని రైతులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నరసింహరావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్, ఆర్ఐలు ఉపేందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ ఎయిడెడ్ పాఠశాలల్లో

## ప్రత్యేక టీచర్లను నియమించాలి



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః రాష్ట్ర వ్యాప్తంగా నడుస్తున్న ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రత్యేక టీచర్లను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంఈవో కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎన్‌పిఆర్‌డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, కోవిడ్ అనంతరం పిల్లల మానసిక స్థితిలో అనేక మార్పులు వస్తున్నాయి అన్నారు. పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల ప్రవర్తనను అర్థం చేసుకునేందుకు వీలుగా పిల్లల వైద్యులు, డెవలపిమెంట్ పీడీయాట్రిషియన్స్, స్పీచ్, లాంగ్వేజ్ థెరపిస్టులు, ఆక్యూఫెషనల్ థెరపిస్టులు, బిహేవియర్ థెరపిస్టులు , కౌన్సిలర్స్ నియమించాల్సిన అవసరం ఉందన్నారు. 2016 ఆర్‌పిడబ్ల్యూడి చట్టంలోని సెక్షన్ 16 ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన విద్యాసంస్థల్లో వైకల్యం కలిగిన విద్యార్థులకు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గిరికల లింగస్వామి,నాగు నరసింహా, పున్న శ్రీధర్, చంద్రశేఖర్, రమేష్, బొడ్డుపల్లి అంజయ్య,నాగేష్ పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు లేగ దూడ మృతి



రాజపేట, మేజర్‌న్యూస్ : పిడుగుపాటుకు లేగ దూడ మృతి చెందిన సంఘటన మండలంలోని సోమారం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు జెల్ల రాజశేఖర్ గౌడ్ తన వ్యవసాయ బావి వద్ద పశువులను రోజులాగే కట్టి వేయగా గురువారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షంతో పిడుగు పడి లేగ దూడ మృతి చెందింది. సుమారు రూ.30 వేల నష్టం జరిగిందని, ప్రభుత్వ ఆదుకోవాలని రైతు వేడుకున్నాడు.

## పిడుగుపాటుతో గేదెలు మృతి



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లాలో గురువారం ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. భువనగిరి మండలం అనంతారం, తుక్కాపురంలో పిడుగుపాటుకు ఇద్దరు పాడి రైతుల గేదెలు మృతి చెందాయి. బిట్ల సంజీవ, వల్లపు పర్వతాలు అనే ఈ రైతుల కుటుంబాలు జీవనాధారంగా గేదెలపై ఆధారపడి జీవిస్తున్నాయి. ఒక్కో గేదె విలువ సుమారు రూ.లక్ష వరకు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

## ఎత్తిపోతల పథకాల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

*జిల్లాలో యూరియా సరిపోను ఉంది*

జిల్లాలో యూరియా సరిపోను ఉందని, ఎంత అవసరం ఉంటే అంత తీసుకోవాలని ముందస్తుగా తీసుకుని నిల్వ చేసుకోవద్దని, బుధవారం ఒక వ్యాగన్, గురువారం ఒక వ్యాగన్ యూరియా వచ్చిందని వాటిని వ్యవసాయ అధికారుల ద్వారా అన్ని పిఏసిఎస్, ఆగ్రో సెంటర్‌లకు సరఫరా చేసి రైతులకు పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ సురేందర్‌రెడ్డి, ఇరిగేషన్ ఈఈలు అశోక్, సత్యనారాయణ, డిఈ స్వామి, ఏఈ శ్రీనివాస్, ఎఫ్ఆర్‌వో ఆదిత్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 13న కుక్కల దత్తత కార్యక్రమం

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అలవాటు పడడం కష్టం కాబట్టి ఇండియన్ కుక్కలని దత్తత ఇస్తున్నట్లు చెప్పారు. 13వ తేదీ సుమారు 50 కుక్కలు దత్తత ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటుండగా, ఇంకా ఎవరైనా ముందుకు వచ్చినట్లయితే 100 కుక్కల వరకు దత్తత ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ మాదిరిగానే నల్గొండలో పెంపుడు కుక్కల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో సుమారు 40 వేల కుక్కలు నల్గొండ జిల్లాలో ఉన్నట్లు తెలిసిందని, మరోసారి సర్వే నిర్వహించి పూర్తిస్థాయిలో ఎన్ని కుక్కలు ఉన్నాయో తెలియజేస్తామని ఆయన వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రమేష్ ,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, తదితరులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయులు సందీప్‌కు అభినందనలు

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు మేకల సందీప్ జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందకోవడం జరిగింది. కాగా గురువారం పాఠశాల హెచ్‌ఎం వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, సుధాకర్, కోటేశ్వరరావు, రాజశేఖర్, పురుషోత్తంలు ఉపాధ్యాయుడైన సందీప్‌ను అభినందించారు.

## దశదిశ కర్మ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః నేరేడుచర్ల మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ అధికార ప్రతినిధి,సోషల్ మీడియా వారియర్ పసుపులేటి నరసింహారావు తల్లి పసుపులే టి.అనంతమ్మ దశదినకర్మ కార్యక్రమంలో, గరిడేపల్లి మండలలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్ దశదిన కర్మ కార్యక్రమంలో మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పాల్గొని అనంతమ్మ, ప్రసాద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గుగులోతు కృష్ణానాయక్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్టరెడ్డి, మండల అధికార ప్రతినిధి రాంసైదులు, పిడమర్తి అంజి, మామిడి వెంకటేశ్వర్లు, నకిరేకంటి రమేష్, సైదులు, బిఆర్ఎస్ సోషల్‌మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా శివాలయంలో అభిషేక హోమం

నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః మండల కేంద్రంలోని శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భాద్రపద మాసంలో గణపతి సంకట చతుర్ధశి సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణి ఆధ్వర్యంలో అభిషేకం, హోమం నిర్వహించారు. హోమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ పుల్లెంల మంగమ్మ శ్రీనివాస్‌గౌడ్, ఎల్ఐసి ఏజెంట్ గంధం భాస్కర్, కదారి జయసుధ శ్రీనివాస్ యాదవ్, భక్తులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యలను పాలకులు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం, సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల వ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 10 వరకు ప్రజా సమస్యలపై నిర్వహించిన సర్వేలో వచ్చిన సమస్యలు పరిష్కరించాలని మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, స్థలం లేని పేదవారికి ప్రభుత్వ స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూమిలేని వ్యవసాయ కూలీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 12 వేలు ఇస్తామన్న హామీని అమలు చేయాలన్నారు. వివిధ ప్రభుత్వశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం ద్వారా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం వెంటనే అందించాలన్నారు. అనంతరం తహసీల్దార్ నాగార్జున రెడ్డికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో భిక్షం, వెంకటయ్య, ఖాసీం, సైదా, నాగమ్మ, నరసింహాచీ ఆరి, సైదులు, వెంకటేశ్వర్లు, సైదయ్య, రాములు, గోపరాజు, బాలసైదులు, సీతారాములు, మాధవరావు,తిరపయ్య,అంజి, శ్రీరాములు, తిరపయ్య, మల్లమ్మ, వెంకటమ్మ,సైదమ్మ,పద్మ, రాములమ్మ పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్లు పెరిగేలా చూడాలి



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : ప్రైవేట్, ప్రభుత్వ కాలేజీలలో ఇంటర్మీడియట్ అడ్మిషన్ ఇంకా పెరిగేలా చూడాలని, పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించాలని, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. పరీక్షలో ఉత్తమ ఫలితాల సాధనకై తీసుకోవాల్సిన కార్యాచరణపై జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్‌లతో గురువారం అదనపు కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ అనేది దశ చాలా కీలకమైనదని,ఇంటర్ విద్యలోనే విద్యార్థుల భవిష్యత్ ఉన్నత చదువుకు వెళ్లే అవకాశం ఉందని, వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా టీచర్లు కార్యాచరణ రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, కేజీవీబీ, మోడల్ స్కూల్, అన్ని సంక్షేమ కళాశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

# సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల బలోపేతం దిశగా అడుగులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తూ వారికి కావలసిన సహకారాన్ని ర్యాంప్ ద్వారా అందించే దిశగా సాగుతుందని జిల్లా ఈడీసి మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ అన్నారు. గురువారం మోత్కూరు ఇక్కత్ హ్యాండ్లూమ్ వీవింగ్ క్లస్టర్‌ను సందర్శించారు. డైరెక్టర్ లక్ష్మీ నర్సయ్య, మేనేజర్ నర్సయ్య ఆధ్వర్యంలో తయారు అవుతున్న ఇక్కత్ చీరలు వివిధ ఉత్పత్తులను పరిశీలించారు. హ్యాండ్లూమ్ ద్వారా తయారు చేస్తున్న ఉత్పత్తులు ఎక్కడ ఎగుమతి అవుతున్నాయని, మార్కెటింగ్ ఇబ్బందులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమల కేంద్రం ద్వారా సహకారాన్ని మగ్గాలు మెషిన్లు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ఎంటర్ప్రెన్యూర్షిప్ సూర్య ప్రకాశ్ గౌడ్ ఇప్పించారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు బత్తిని మహేష్, కార్తీక్‌తో పాటు చేనేత కార్మికులు పోచం కన్నయ్య, రేగోటి శ్రీనివాస్, కొక్కుల రమేష్, ఏలూరు మత్స్యగిరి, పెండెం రాజారాం, దోర్నల మత్స్యగిరి పాల్గొన్నారు.

# యువత గంజాయి మత్తు వీడేలా అవగాహన సదస్సులు



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : యువత గంజాయి బారిన పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలో గంజాయి నియంత్రణపై నిర్వహించిన సమావేశంలో జిల్లా అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా రెవిన్యూ డివిజన్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, పోలీస్ శాఖ, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ రకాల మాదకద్రవ్యాలపై 35 కేసులు నమోదు కాగా,75 మంది అరెస్టు అయినట్లు తెలిపారు. ఈ మేరకు డ్రగ్స్ వినియోగ ప్రాంతాలను గుర్తించాలన్నారు. సంబంధిత అధికారులు అందరూ సమన్వయం చేసుకుంటు గంజాయి రహిత జిల్లాగా మార్చాలన్నారు. మత్తు పదార్థాలకు బానిస కాకుండా, యువత వాటి వల్ల కలిగే నష్టాలను తెలిసేలా అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి నరసింహారావు,జిల్లా వైద్య శాఖ అధికారి మనోహర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారి పాఠశాలలు సందర్శన




హాలియా, మేజర్‌న్యూస్ : జిల్లా విద్యాశాఖ అధికారి అయిన మండల స్పెషల్ ఆఫీసర్ బొల్లారం బిక్షపతి అనుముల మండలం హాలియా పట్టణంలోనీ ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఎస్సీ గర్ల్స్ హాస్టల్ కేజీబీవీ, ప్రాథమిక ఉపకేంద్రం కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి ప్రాథమిక పాఠశాల కొత్తపల్లి ని సందర్శించి నారు ఈ సందర్భంగా హాస్టల్స్ లలో వారు గమనించిన విషయాలను వార్డెన్స్కు సూచిస్తూ హాస్టల్స్‌లోని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకొని కూరగాయల మొక్కలు ఆకుకూర ముక్కలు నాటాలని వాటి ద్వారా వచ్చిన ఆకుకూరలు కాయ గూరలను పంటకు ఉపయోగించాలని తెలిపినారు. వార్డెన్స్ స్థానికంగా ఉంటూ హాస్టల్‌లో ఉండే పిల్లలను తమ సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని వారికి ఏదైనా ఇబ్బంది అయితే వెంటనే స్పందించాలని తెలిపినారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల కొత్తపల్లిలో విద్యార్థులను చదివించి వారి సామర్థ్యాలను తెలుసుకున్నారు. ప్రాథమిక పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి అంగన్వాడి కేంద్రాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు నడపవలె మనీ సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో ఏడవ తరగతి విద్యార్థులను ఆంగ్లం సబ్జెక్ట్ చదివించి సంతృప్తి వెలిపరిచినారు. అదేవిధంగా స్కూల్ కాంప్లెక్స్ మీటింగ్లు ఉన్నప్పుడు మిగతా ఉపాధ్యాయులు సెలవులు పెట్టకుండా పాఠశాల సాఫీగా నడిచేటట్టు ప్రధానోపాధ్యాయులకు సహకరించాలని ఉపాధ్యాయులకు తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గుండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా కొత్తపల్లిలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్నటువంటి ఆరోగ్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కాబట్టి జ్వరాలు వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండాలని అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపినారు. అదే విధంగా సబ్ సెంటర్లో ఉన్న మందులు మొత్తాన్ని పరిశీలించి సంతృప్తి చెందినారు.

# నా హయాంలోనే రుద్రమ చెరువును పర్యాటక కేంద్రంగా కృషి చేస్తా

## ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామానికి సమీపంలో గల రుద్రమ చెరువును నేను అధికారంలో ఉన్నప్పుడే పర్యాటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రజలకు హామీ ఇచ్చారు. గురువారం పర్యాటక అధికారులతో కలిసి రుద్రమ చెరువును క్షేత్ర పరిశీలన చేసిన అనంతరం చెరువు యొక్క విశిష్ట త గూర్చి పర్యాటక అధికారులకు తెలుపుతూ మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో చెరువులు గుట్టలు కలిసి మొత్తం దాదాపు 663 ఉన్నవని అందులో ఈ రుద్రమ చెరువు చాలా పెద్దదని దాదాపు 1000 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ రుద్రమ చెరువు చుట్టూ గుట్టలతో ఆవరించి ఉండి హైవేకు సమీపంలో ఉన్నదని అన్నారు. దాదాపు 30 వేల ఎకరాల వ్యవసాయ సాగుకు దీని నీరు ఉపయోగపడుతుందని తెలిపారు. పర్యాటక కేంద్రానికి కావాల్సిన 365 రోజులు చెరువులో నీరు ఉండే విధంగా ప్రయత్నం చేస్తానని పర్యాటక అధికారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానంద్, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, ఏఎంసి వైస్ చైర్మెన్ చింతకుంట్ల వెంకన్న, అన్నారం గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రెడ్డి, కొండరాజు, దాసరి శ్రీను. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# 10 విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తీర్ణత సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

## నల్లబండగూడెం ఉన్నత పాఠశాల ఆకస్మికంగా తనిఖీ



కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించి ఉత్తీర్ణత పొందాలని జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్ ఆకాక్షించారు. గురువారం కోదాడ మండలం నల్లబండగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతిలో జరుగుతున్న మ్యాథ్స్ సబ్జెక్టు నోట్ బుక్‌లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలకు రైటింగ్ బాగా ప్రాక్టీస్ చేస్తేనే మంచి మార్కులు వస్తాయని సూచించారు. మీరు భవిష్యత్‌లో ఏమి అవ్వాలని ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకొని చుదువు కుంటే కలిగే ప్రయోజనాలను విద్యార్థులకి తెలియజేసి ప్రోత్సాహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ప్రధాన ఉపాధ్యాయురాలు వసంత, ఉపాధ్యాయురాలు శైలజ, ఆర్ఐ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు

## మున్సిపల్ కమిషనర్ రమాదేవి




కోదాడ, మేజర్‌న్యూస్ : తల్లిదండ్రులే పిల్లలకు మొదటి గురువులు అని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం (బి)లో వసతి గృహ సంక్షేమ అధికారి సిహెచ్ పద్మ అధ్యక్షతన నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు సమాజ రూపకర్తలు అని ఉత్తమ సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిది అన్నారు. ప్రతి విద్యార్థి లో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుందని దానిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. వసతి గృహాల్లో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తున్నదని విద్యార్థులు వాటిని సద్వినం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు తరచూ పేరెంట్స్ మీటింగ్ కు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో వసతి గృహ సంక్షేమ అధికారి సిహెచ్ పద్మ, మున్సిపల్ డిఈ సాయి లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుశీల భాయి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల్ని అప్పటికప్పుడే పరిష్కరించిన కలెక్టర్



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పలు సమస్యలపై కలెక్టర్ దగ్గరకు వచ్చిన బాధితులకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అప్పటికప్పుడే పరిష్కారం చూపించేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి రోజు ప్రజలకు అందుబాటులో భాగంగా గుండాల మండలం పరిధిలో భూ భారతిలో వచ్చిన దరఖాస్తులని వెంటనే పరిశీలించాలని తహసీల్దార్‌కి కలెక్టర్ ఫోన్ చేసి ఆదేశాలు జారీ చశారు. అలాగే రాజాపేటలో తాటిచెట్ల చుట్టూ శ్రీ గంధం చెట్లు పెట్టి గౌడ కులస్థులని తాటి చెట్టు ఎక్కనివట్లేదని కలెక్టర్ కు దరఖాస్తు ఇచ్చారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ సంబధిత ఎక్సైజ్ అధికారికి ఫోన్ చేసి రేపటిలోగా సమస్య పరిశీలించాలని ఆదేశించారు. మరోవైపు రాజాపేట, వలిగొండకి సంబంధించిన గురుకుల పాఠశాలల్లో సీటు కావాలని విద్యారుల తల్లిదండ్రులు అడగగా వెంటనే స్పందించిన కలెక్టర్ సీటు ఇవ్వాలని సంబధిత స్కూల్ ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా తమ సమస్యలకు అప్పటికప్పుడే పరిష్కారం చూపిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# టాప్ స్టూడెంట్స్‌కు కలెక్టర్ ఆఫర్

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : చదువులో రాణించే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకి మధ్యాహ్నం భోజనంలో పెట్టే ఆహారాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఆహారం రుచికరంగా ఉంటుందా, సరిపోను పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. పదో తరగతిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని, గత విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణత శాతం ఎంత వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. ఈ విద్యా సంవత్సరంలోనూ వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎక్కువ మార్కులు వచ్చిన 250 మంది విద్యార్థులకు సైకిల్స్ పంపిణీ చేస్తామని, ఈ స్కూల్ నుండి కూడా విద్యార్థులు సైకిల్స్ తీసుకుంటారా లేదా అని విద్యార్థులను అడిగారు. ఈ సంవత్సరం మంచి మార్కులు సాధించే విద్యార్థినీ, విద్యార్థులకు సైకిల్స్ అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కష్టపడి చదివే విద్యార్థులను తానెప్పుడూ ప్రోత్సహిస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చశారు. అంగన్వాడీకి ఎంత మంది గర్భిణిలు, బాలింతలు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. రోజూ అందరికి నాణ్యతతో కూడిన పౌష్టికాహారాన్ని పెడుతున్నారా, పాలు, గుడ్డు పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలలో ఎవరైనా బలహీనంగా ఉన్నారా, ఉంటే వారికి బాలామృతం ప్లస్ ఇచ్చారా, రోజు రెండు పూటలా తినిపించాలని తెలియజేయలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి 50 కేజీల బియ్యం ఆర్థిక సహాయం అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయములో గ్రామ పంచాయతీ కార్మికుడు ఎలక్ట్రీషన్‌గా పనిచేస్తున్న రవిరాల శ్రీను గత కొంత కాలముగా కిడ్నీ సంబందిత వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన సామజిక సేవకులు కంచర్ల సందీప్ ఆధ్వర్యంలో గురువారం కుటుంబ సభ్యులను పరమార్చించి తన ప్రగాఢ సానుభూతినీ తెలిపారు. అనంతరం 50 కేజీల బియ్యంను, రూ.2,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సందీప్, దుబ్బ పురుషోత్తం, పందుల నర్సింహ, పందుల సుధాకర్ పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత శ్రీపాది ఉపేందర్‌ని ఘనంగా సన్మానించిన బిసి యువజన సంఘం మండల అధ్యక్షుడు దూబని మల్లేష్ యాదవ్. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీపాది ఉపేందర్‌ని బీసీ యువజన సంఘం మండల అధ్యక్షుడు దూబని మల్లేష్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు పొందడం ప్రతిభకు దక్కిన గౌరవం అని విద్యార్థులకు వినూత్న శైలిలో బోధించడం ఆయన ప్రత్యేకత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి సాకేత్, విజయ్ కుమార్, వంశి, వీరబోయిన ప్రవీణ్, ఉప్పల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను ఉన్నతిగా తీర్చిదిద్దేది భాష ఉపాధ్యాయులే

## జిహెచ్ఎం శ్రీనివాసరావు వెల్లడి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : తెలుగు భాషా బోధనలో భాష ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని నాంపల్లి మండలంలోని ముష్టిపల్లి హైస్కూల్లో నిర్వహించిన తెలుగు కాంప్లెక్స్ సమావేశాన్ని ఉద్దేశించి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మునగాల శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడినారు. బోధన మెలకువలు మెరూపరచుకోవడానికి కాంప్లెక్స్ సమావేశం ఎంతో ఉపయోగమని అన్నారు సమావేశంలో నాంపల్లి మర్రిగూడ చింతపల్లి గట్టుపల్ మండలాల పరిధిలోని తెలుగు భాష ఉపాధ్యాయులు పాల్గొన్నారు జిహెచ్ఎం శ్రీనివాసరావు భోజన వసతి ఏర్పాటు చేయక ఆర్పీలుగా దామోదరచారి కృష్ణారెడ్డి వివరించారు.

